## క్లుప్తంగా

### మంచినీటి కొరత లేకుండా చర్యలు



బోరు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దానయ్య

**మందస:** వేసవికాలంలో మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ డొక్కరి దానయ్య చెప్పారు. ఉద్దానం ప్రాంతమైన సరియాపల్లిలో పవర్‌బోరు నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ఎద్దడికి అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తామన్నారు. సర్పంచ్ బత్తిని వెంకటరావు, ఎంపీటీసీ సభ్యురాలు బిసాయి నీలవేణి, వైస్ సర్పంచ్ బాడపల్లి సోమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ చెలియా లచ్చయ్య, సీఎఫ్ భాస్కర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్పు కృష్ణమూర్తి, డొంబురు, మాధవ్ ఉన్నారు.

### విద్యార్థులకు ఉపయోగపడే ఆవిష్కరణలు జరగాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**టెక్కలి:** సాంకేతిక పరిజ్ఞానంలో చోటు చేసుకుంటున్న సరికొత్త పరిణామాలకు అనుగుణంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు రచించాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు సూచించారు. కళాశాలలో ఈసీఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు ఎంఎస్‌వీఎస్ఎస్ కుమార్, పాగోటి శిరీష్‌కుమార్, పేడాడ కామేశ్వరరావు సంయుక్తగా రాసిన డిజిటల్ లాజిక్ డిజైన్ పుస్తకాన్ని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆర్అండ్‌డీ డీన్ ఆజాద్, ఈసీఈ హెచ్‌వోడీ బి.రామారావు పాల్గొన్నారు.

### ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



వైద్యుడు కేశవరావుకు జ్ఞాపికను అందజేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**టెక్కలి:** వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఈఎన్‌టీ వైద్యుడు కె.కేశవరావు సూచించారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చిన్ననారాయణపురం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా సోమవారం నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ పీవో కె.గొల్ల, వలంటీర్లు పాల్గొన్నారు.

### అర్జీలన్నీ పరిష్కరించాలి



వినతులు స్వీకరిస్తున్న నూరుల్ కమర్

**టెక్కలి:** స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రతీ అర్జీను పరిష్కరించాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కమర్ ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో డివిజన్ పరిధిలో పలు సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా హౌసింగ్, పింఛన్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై పలువురు విన్నవించారు. స్పందనకు వచ్చిన వినతులను ఆయా విభాగాల అధికారులతో పరిష్కారమయ్యే విధంగా చూస్తామని పేర్కొన్నారు.

### బరంపురం-విశాఖ ప్యాసింజర్ రైలుకు ఘన స్వాగతం



రైలుకు స్వాగతం చెబుతున్న నాయకులు

**కంచిలి:** పలాస నుంచి విశాఖపట్నం వరకు నడుస్తున్న ఈఎంయూ రైలును బరంపురం వరకు విస్తరించారు. ఈ మేరకు ఆ రైలు బరంపురం నుంచి సోమవారం వేకువ జామున బయలుదేరగా సోంపేటలో ప్రయాణికుల సంఘం ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ సీపాన గుణవతి, ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, సోంపేట, కంచిలి మండలాలకు చెందిన పలువురు ఉన్నారు.

### ఇంటి హక్కు పత్రాల అందజేత

**ఇచ్ఛాపురం రూరల్:** మశాఖపురం పంచాయతీకి చెందిన పలువురు లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలను సోమవారం పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నగిరేడ్ల చిరంజీవి, రెడ్డిపాల దానేష్, వీఆర్వో తారకేష్ ఉన్నారు.

## మౌలిక వసతుల కల్పనే
# ప్రభుత్వ ధ్యేయం



శారదాపురంలో పర్యటిస్తున్న చైర్‌పర్సన్ విజయ

● జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

**సోంపేట:** గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. బేసిరామచంద్రాపురం గ్రామంలో రూ. లక్షల ఎంపీపీ నిధులతో నిర్మించనున్న హరిజన వీధి శ్మశానవాటిక మండపానికి, మాకన్నపురం పంచాయతీ శారదాపురంలో రూ. 23 లక్షలతో నిర్మాణం చేపడుతున్న జలజీవన్ మిషన్ పనులకు భూమిపూజ చేశారు. అలాగే టి.శాసనాం గ్రామంలో రూ. మూడు లక్షల గడప గడపకు నిధులతో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్‌ను చైర్‌పర్సన్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ సమప్రాధాన్యం ఇచ్చారన్నారు. పేద ప్రజల పక్షాన నిలిచిన సీఎంకు ప్రజలు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, బేసిరామచంద్రాపురం సర్పంచ్ బుద్దాన రోహిణి, ఎంపీటీసీ సభ్యురాలు వాసెట్టి సుజాత, బతకల సతీష్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంచిమనసుతో మద్దతివ్వండి

● దువ్వాడ శ్రీనివాస్



గ్రామస్తులతో మాట్లాడుతున్న శ్రీనివాస్

**కోటబొమ్మాళి:** ప్రజలందరూ మంచిమనసుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని ఎమ్మెల్సీ, పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. కోటబొమ్మాళి పంచాయతీలో సోమవారం పర్యటించి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులను కలిసి వారి మద్దతుకోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటుఅడిగే హక్కు తమకు మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాడాన మురళీ, వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, పార్టీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు, ఏఎంసీ వైస్‌చైర్మన్ బొడ్డు వెంకటరమణ, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఎంపీటీసీ సభ్యుడు కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, నాయకులు చింతాడ అనిరుద్రుడు, సుంకరి జనార్దన, కల్లి విశ్వనాథరెడ్డి, రాంపాత్రుని శివారెడ్డి, ఎ.సురేష్, డీలర్ క్రిష్ణ ఉన్నారు.

## బూత్ కమిటీల ఏర్పాటు వేగవంతం

● మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్



మాట్లాడుతున్న సాయిరాజ్

**కవిటి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పాలక మండలి ఆదేశాల మేరకు బూత్‌కమిటీల నియామక ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఇచ్ఛాపురం మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. సోమవారం మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో కవిటి మండలం ముఖ్యనేతలతో ఈ మేరకు సమీక్ష నిర్వహించారు. పార్టీ అధిష్టానవర్గం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు అన్ని బూత్‌లకు కమిటీల నియాకం త్వరితగతిన పూర్తిచేయడం నాయకులు కీలకపాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, వైస్ ఎంపీపీలు పి.నేతాజీ, కె.గోపయ్య, పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్‌సాహూ, ఏఎంసీవైస్ చైర్మన్ వై.నీలయ్య, పి.నీలాచలం, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

## లైన్‌మెన్ల పాత్ర కీలకం



సిబ్బందితో మాట్లాడుతున్న శంకరరావు

**టెక్కలి:** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందజేయడంలో క్షేత్ర స్థాయిలో లైన్‌మెన్ల పాత్ర కీలకమని టెక్కలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శంకరరావు అన్నారు. జాతీయ విద్యుత్ లైన్‌మెన్ దినోత్సవం సందర్భంగా సోమవారం టెక్కలి డివిజన్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ లైన్‌మెన్ విద్యుత్ భద్రత నియమాలు పాటించాలన్నారు. సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు సరిచేసే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామ స్థాయిలో వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారికి నాణ్యమైన సేవలు అందజేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఉత్తమ లైన్‌మెన్లగా ఎ.నారాయణరావు (నరసింగపల్లి), ఎల్.ప్రవీణ్‌కుమార్ (బూరగాం), కొంచాడ శంకరరావు (బోరుభద్ర), యర్నాగుల నీలకంఠం( చిన్నతుంగాం), తిరుమల బ్రహ్మం రాణా (హెచ్.ఎన్.పేట), ఎ.గోపాలరత్నం (నందిగాం), ఎ.ప్రతాప్ (నందిగాం) తోట గోపాలం (కోటబొమ్మాళి),పైల కాంతారావు (కోటబొమ్మాళి)లను ఎంపిక చేశారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కృష్ణమూర్తి, విష్ణుమూర్తి, ప్రసాదరావు, ఇందిర, పలువురు ఏఈలు పాల్గొన్నారు.

## ఆస్పత్రికి వెళ్లి.. పింఛన్ అందజేసి..



కాశీబుగ్గ: దమయంతికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ స్వప్న



వజ్రపుకొత్తూరు రూరల్: చిన్నమ్మడుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గాయత్రి

**వజ్రపుకొత్తూరు రూరల్:** పాతటెక్కలి పంచాయతీ లింగాలపాడు గ్రామానికి చెందిన ఇచ్ఛాపురం చిన్నమ్మడు అనారోగ్యంతో శ్రీకాకుళంలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈమెకు ఈ నెలకు సంబంధించి వృద్ధాప్య పింఛన్ మంజూరైంది. దీంతో గ్రామ వలంటీర్ వజ్జ గాయత్రి సోమవారం వంద కిలోమీటర్లు ప్రయాణం చేసి ఆస్పత్రిలో ఉన్న చిన్నమ్మడుకు పింఛన్ మొత్తం మూడు వేల రూపాయలను అందజేసి ఆదర్శంగా నిలిచారు.

**కాశీబుగ్గ:** బొడ్డపాడు గ్రామానికి చెందిన బొడ్డు దమయంతి రెండు కిడ్నీలు పాడైపోయి పలాస కిడ్నీ పరిశోధన కేంద్రంలో డయాలసిస్ సేవలు పొందుతుంది. ఇటీవల బీపీ పెరిగిపోయి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం నిమిత్తం రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. దీంతో ఈ నెలకు సంబంధించిన పింఛన్ మొత్తం పది వేల రూపాయలను గ్రామవలంటీర్ బొడ్డు స్వప్న వంద కిలోమీటర్లు ప్రయాణించి.. ఆస్పత్రికి వెళ్లి దమయంతికి అందజేశారు.

## ఆరోగ్యశ్రీ ఆదుకుంది



హైమావతిని పరామర్శిస్తున్న నాయకులు

**కాశీబుగ్గ:** మున్సిపాలిటీ మూడో వార్డు జయరామ చంద్రపురం గ్రామానికి చెందిన పిన్నింటి హైమావతి గుండె సంబంధిత వ్యాధితో బాధపడేవారు. దీంతో ఆమెకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శ్రీకాకుళంలోని మెడికవర్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయడంతో కోలుకొని ఇంటికి చేరారు. ఈ సందర్భంగా ఆమె 'సాక్షి'తో మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకమే తన ప్రాణాన్ని కాపాడిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆపరేషన్ కోసం ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసినట్టు చెప్పారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేక శ్రద్ధతో సకాలంలో ఆపరేషన్ అయిందని చెప్పి ఆయనకు, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా హైమావతిని మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, కౌన్సిలర్లు సవర సోమేశ్వరరావు, సనపల సింహాచలం, బదకల తుంబేసు, బల్ల శ్రీనివాస్, కిక్కర ఆదినారాయణ, కిక్కర పాపారావు, పిన్నింటి నాగేశ్వరరెడ్డి, బిరగడ్ల ప్రసాద్, బద్రి నాగార్జున, మార్పు వెంకటరమణ, డిక్కల ధనుంజయ, బద్రి రమణ, రంది రాజారావు పరామర్శించారు.

### ఎన్నికలకు సిద్ధం కావాలి



కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు

**మందస:** ఎన్నికలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేడరు సిద్ధం కావాలని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. కొత్తపల్లి గ్రామంలో 'మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రానున్న ఎన్నికలు ఎంతో కీలకమైనవన్నారు. కొత్తపల్లి సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సేనాపతి దివ్య, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ చింతాడ గణపతి, మండల కన్వీనర్ దుంపల వైకుంఠరావు, కోఆప్షన్ సభ్యుడు యవ్వారి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు మార్పు కృష్ణమూర్తి, సేనాపతి ఈశ్వరరావు, కర్రి వెంకటరావు, అన్నెపు సుధాకర్, పైల నారాయణరావు, బాడ భాస్కరరావు, కుదర్ల గోపి, వజ్జ భాస్కరరావు, దివాకర్‌పాణిగ్రాహి, దేవరాజు ఉన్నారు.

### దివ్యాంగుల భవన నిర్మాణానికి రూ. లక్ష విరాళం

**కంచిలి:** మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రం భవన నిర్మాణానికి కవిటి మండలం బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన మార్పు మోహనరావు, క్రిష్ణవేణి దంపతులు లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. వారి కుమారుడు దివంగత వంశీకృష్ణ జ్ఞాపకార్థం ప్రకటించిన ఈ మొత్తాన్ని సంస్థ ప్రతినిధులకు సోమవారం అందజేశారు.

### డిప్యూటీ ఈవోగా రామకృష్ణ



రామకృష్ణను అభినందిస్తున్న సిబ్బంది

**టెక్కలి రూరల్:** టెక్కలి డిప్యూటీ ఈవోగా నక్క రామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గార ఎంఈవోగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. కాగా ఇప్పటివరకూ ఇన్‌చార్జిగా వ్యవహరించిన ఆర్.విజయకుమారి శ్రీకాకుళం డిప్యూటీ విద్యాశాఖాధికారిగా వెళ్లిపోయారు. బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణను మండల విద్యాశాఖాధికారులు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావు, పలువురు ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

### ఇంటి పట్టాల పంపిణీ

**ఇచ్ఛాపురం:** బెల్లుపడకాలనీ సచివాలయం పరిధిలోని 83 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్-2 లాబాల స్వర్ణమణి, వార్డు కౌన్సిలర్లు పల్లంటి మధుమూర్తి, గువ్వాడ ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, నాయకులు బర్ల లక్ష్మణ, పి.కృష్ణ, హరికృష్ణ, నీలాద్రి, సోమేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కవిటి:** రాజపురం ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఆసక్తి ఉన్నవారు ఈ నెల 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.75, బీసీ, ఓబీసీ కేటగిరీ విద్యార్థులు రూ.150 ఫీజు చెల్లించాలన్నారు. ఏప్రిల్ 21 జరగనున్న ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కులు, ప్రతిభ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. వివరాల కోసం 63010 62819, 95155 44002 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఘనంగా రుషిస్వామి వార్షికోత్సవం



స్వామివారిని దర్శించుకుంటున్న మంత్రి అప్పలరాజు తదితరులు

**కాశీబుగ్గ:** కాశీబుగ్గ రోటరీనగర్‌లో భద్రావతి సమేత శ్రీభావన రుషిస్వామి వారు అష్టమ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. శ్రీమార్కండేయ పద్మశాలీల సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య పలువురు ముత్తైదువులు కుంకుమ పూజలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మాధభక్తుల శివ, ఉపాధ్యక్షుడు మంచింశెట్టి ప్రభాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి దొడ్డి శంకరరావు, సహాయ కార్యదర్శి రుఫీధుల నాగేశ్వరరావు, కోశాధికారి మాడెంవర సత్యనారాయణ పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు పెద్దపీట



ఆత్మీయ సమ్మేళనంలో మహిళలతో చైర్‌పర్సన్ విజయ

**ఇచ్ఛాపురం రూరల్:** మహిళా సాధికారతకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని జెడ్పీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. కేశుపురం గ్రామంలో సోమవారం స్థానిక మహిళా సంఘాలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో 50 శాతం అవకాశం కల్పించారన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తంరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సల్ల దేవరాజు, కౌన్సిలర్ బచ్చు జగన్, నీలాపు చంద్రయ్య, కొప్పల హేమంత్, బడుత ప్రకాశ్ పాల్గొన్నారు.

## 16న జాతీయ లోక్‌అదాలత్



మాట్లాడుతున్న ప్రసన్నలత

**కాశీబుగ్గ:** ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పలాస ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత కోరారు. న్యాయవాదులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల ఎనిమిదో తేదీన జరగాల్సిన అదాలత్ మహాశివరాత్రిని పురస్కరించుకొని 16వ తేదీకి వాయిదా వేసినట్టు పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.విశ్వేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి జి.ఎం.ఎస్.అనిల్ రాజ్, లోక్ అదాలత్ సభ్యుడు జి.ప్రభాకర్ ఉన్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రచారం



థ్యాంక్యూ సీఎం సార్ ప్లకార్డులతో మహిళలు

**కాశీబుగ్గ:** సంక్షేమ పథకాలపై మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు ఆధ్వర్యంలో సోమవారం ప్రచార కార్యక్రమం చేపట్టారు. పది, 17వ వార్డుల్లో ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. మహిళలు థ్యాంక్యూ సీఎం సార్ ప్లకార్డులు పట్టుకొని సందడి చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, పార్టీ జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ శంకర్ పండా, కౌన్సిలర్లు సనపల సింహాచలం, జేసీఎస్ కన్వీనర్ బల్ల శ్రీనివాసరావు, శర్వాణ గీత, కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్, నాయకులు దున్న సత్యం, కొంచాడ రాజాశ్రీకాంత్, బదకల తుంబేసు, కవిటి సూరిబాబు ఉన్నారు.

## సంక్షిప్తంగా..

**అభివృద్ధి కార్యక్రమాలకు పొదుపు నిధులు**

**ఇచ్ఛాపురం రూరల్:** స్వయంశక్తి సంఘాల బ్యాంకు ఖాతాల్లో నిరర్థకంగా ఉన్న పొదుపు నిధులను సంఘ సభ్యులు తమ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో సిబ్బందితో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఈ నెలాఖరులోగా ప్రతి సంఘం ఖాతాలో ఉన్న పొదుపు నిధులను ఉపయోగించుకొనే విధంగా సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు.

**వలంటీర్లు నిస్వార్థ సేవకులు**

**ఇచ్ఛాపురం రూరల్:** ప్రభుత్వానికి.. ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న గ్రామ వలంటీర్లు నిస్వార్థక సేవకులని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిరియ విజయ అన్నారు. ఈశ్వరం గ్రామ సచివాలయంలో సోమవారం నిర్వహించిన 'వలటీర్లకు వందనం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్తున్న గ్రామ వలంటీర్లు పనితీరుకు ఇతర రాష్ట్రాల సైతం సలాం చేస్తున్నాయని అన్నారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, కౌన్సిలర్ బచ్చ జగన్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సల్ల దేవరాజు, మాజీ ఎంపీపీ కారంగి మోహన్‌రావు ఉన్నారు.

**'ఉపాధి'ని రైతులకు అనుసంధానం చేయాలి**

**పలాస:** మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలని రైతు సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు పలాస ఆర్డీవో డాక్టర్ భరత్‌నాయక్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీడి పంటకు పంటల బీమా పథకాన్ని వర్తింప చేయాలని, 80 కిలోల బస్తాకు రూ.16 వేలు చెల్లించాలని కోరారు. అలాగే సాగునీటి కాల్వలను మరమ్మతులు చేయాలని, చెరువుల ఆక్రమణలను తొలగించి పూడికలు తీయాలని, వంశధార-బాహుదా నదులను అనుసంధానం చేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతాంగ సమస్యల సాధన కమిటీ, మహేంద్ర చైతన్య రైతు సంఘం నాయకులు దాసరి శ్రీరాములు, మామిడి మాధవరావు, తామాడ త్రిలోచనరావు, కుత్తుం మాధవరావు, మద్దిల ధర్మారావు, పుచ్చ దుర్యోధనరావు, నల్ల హడ్డీ, మజ్జి బాబూరావు, రాజాం గుణవంతు ఉన్నారు.

**ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలి**

**మందస:** ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టిసారించాలని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో రైతు సాధికారసంస్థ ప్రజల భాగస్వామ్యంతో ఏపీసీఎన్ఎఫ్(ప్రకృతి వ్యవసాయం) అమలు చేస్తోందన్నారు. ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయం చేసే పద్ధతిని ప్రకృతి వ్యవసాయమంటారన్నారు. ఈ విధానంతో రైతులకు సాగు ఖర్చులు తగ్గుతాయన్నారు. భూసారం పెంపు, నీటి సంరక్షణ, జీవ వైవిధ్యం, పోషకాలతో కూడిన ఆహార ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏపీసీఎన్ఎఫ్ పథకం అమలు చేసే బాధ్యత మండల మహిళా సమాఖ్యదేనన్నారు. స్వయంశక్తి, గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలో కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. ప్రణాళిక, అజెండాలు నిర్ణయిస్తే.. రైతు సాధికార సంస్థ అవసరమైన సాంకేతికతను అందిస్తుందన్నారు. ఈసీ సభ్యులకు, సీసీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది వై.ముసలయ్య, సంజీవరావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సవర కాంతమ్మ, కార్యదర్శి మీనా, యూనిట్ ఇన్‌చార్జి సవర బాలకృష్ణ, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.